E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA | సంపుటి :01 | సంచిక :164 | శనివారం 23 మే 2026 | ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ | పేజీలు: 08 | వెల :05/-

## తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ లైతే పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా?

### : సుప్రీంకోర్టు




**తెలుగు గళం :** రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరమేంటని ప్రశ్నించింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు (క్రీమీ లేయర్) రిజర్వేషన్ ప్రయోజనాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ జరిగింది.

"తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఇలా ఒక స్థాయికి చేరుకున్న వ్యక్తుల్ని మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి.

## 'ప్రజలపై ఆర్థిక ఒత్తిడి పడొద్దు'

### కీలక రంగాలపై ప్రధాని మోడీ స్పెషల్ ఫోకస్!




**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** ఐదు దేశాల పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగొచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కీలకమైన కేబినెట్ భేటీలో పాల్గొన్నారు. గురువారం రాత్రి కేంద్ర మంత్రిమండలితో నాలుగున్నర గంటలపైగా సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. తొమ్మిది ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు తమ ప్రగతి నివేదికలను ఈ భేటీలో ప్రధానికి సమర్పించాయి. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు అవసరమైన పాలనా ప్రాధాన్యతలు, సంస్కరణలు, భవిష్యత్తు కార్యాచరణపై వ్యవసాయం, అడవులు, కార్మిక, రోడ్డు రవాణా, కార్పొరేట్ వ్యవహారాలు, విదేశాంగ, వాణిజ్యం, విద్యుత్ శాఖలు వివరణాత్మక ప్రెజెంటేషన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీరితోపాటు కేబినెట్ సెక్రెటరీ, నీతి ఆయోగ్ కూడా ప్రెజెంటేషన్స్ ఇచ్చాయి. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ అనేది కేవలం నినాదం కాదని, అది ప్రభుత్వ కమిట్‌మెంట్ అని మంత్రులకు చెప్పినట్లు సమాచారం.

## కాక్‌రోచ్ జనతా పార్టీలో ప్రకాష్ రాజ్ ఎంట్రీ..




**తెలుగు గళం:** సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' లోకి ఇప్పుడు సెలబ్రిటీల ఎంట్రీ మొదలైంది. వైవిధ్యభరిత నటుడు ప్రకాష్ రాజ్ తాజాగా ఈ డిజిటల్ ఉద్యమంలో భాగస్వామి అవుతూ సోషల్ మీడియాలో ఒక ఆసక్తికరమైన వీడియోను పంచుకున్నారు. తనను తాను ఒక "బొద్దింక"గా అభివర్ణించుకుంటూనే.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.

# మహిళా శక్తికి ప్రజా పాలన అండ

- వారం రోజుల మహిళా వారోత్సవాలు
- గ్రామీణ మహిళల అభివృద్ధికి భారీ ప్రణాళిక
- మహిళా సంఘాలకు కొత్త ఆర్థిక అవకాశాలు
- సీఎం చేతుల మీదుగా ఇంక్యుబేటర్ ప్రారంభం
- మహిళల సాధికారతకు ప్రభుత్వం బిగ్ ప్లాన్
- మహిళా సంఘాలకు రుణాలు, జీవనోపాధి యూనిట్లు
- మహిళల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు
- సౌర విద్యుత్ ప్లాంట్లతో మహిళలకు కొత్త దారి
- టీన్ ఏజ్ బాలికలకు మాక్ పార్లమెంట్
- మహిళల భద్రత, ఉపాధిపై ప్రత్యేక దృష్టి
- మహిళా సంఘాలను ఉత్పాదక శక్తులుగా తీర్చిదిద్దే లక్ష్యం



**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నెల 25 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహించనుంది. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ మహిళలు, స్వయం సహాయక సంఘాలు, సంస్థలు, యువతులు, బాలికలు, దివ్యాంగులు, వృద్ధులతో సహా అన్ని వర్గాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ వారం రోజుల పాటు విభిన్న కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధుల విస్తరణ, సామాజిక భద్రత, ఆరోగ్యం, భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, మౌలిక వసతుల ప్రారంభోత్సవాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్, రుణమేళాలు నిర్వహించనున్నారు.

**సీఎం చేతుల మీదుగా ప్రారంభం**

మే 29న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేకంగా మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం ఇంక్యుబేటర్ ప్రోగ్రాం ప్రారంభించి, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమం నిర్వహించనుండటం ఈ వారోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. మహిళా సంఘాలకు ఆర్థిక అవకాశాలు విస్తరించే దిశగా ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుంది. మహిళా సంఘాలను కేవలం పొదుపు సమూహాలుగా కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నడిపించే ఉత్పాదక శక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. బ్యాంకురుణాలు, జీవనోపాధి యూనిట్లు, సూక్ష్మ పరిశ్రమలు, వ్యవసాయ ప్రాసెసింగ్ కేంద్రాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను గ్రామ స్థాయికే తీసుకెళ్తున్నామని చెప్పారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబాలు బలపడటమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్ఠమవుతుందని పేర్కొన్నారు.

మిగతాది 2 లో..

## ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

### హరీష్ రావు సంచలన ప్రకటన




## దేశంలో మరో సమర శంఖం

### ఏపీతో సహా 24 స్థానాలకు నోటిఫికేషన్




**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** రాజ్యసభకు సంబంధించి దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న 24 స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 10 రాష్ట్రాల పరిధిలోని ఈ స్థానాలకు జూన్ 1న అధికారికంగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.

## కోస్తాకు అత్యంత ఎండల ముప్పు హెచ్చరించిన ఐఎండీ




**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** తెలుగు రాష్ట్రాల్లో ప్రజలను సూర్యుడు తన ప్రతాపంతో బెంబేలెత్తిస్తున్నాడు. ఓ వైపు తీవ్రమైన ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంటే.. మరోవైపు వడగాలులు వీస్తున్నాయి. దీంతో చిన్న పిల్లల నుంచి అన్ని వయసుల వారు నానా నరకయాతన అనుభవిస్తున్నారు. 10 నిమిషాలైనా బయటికెళ్లాలంటేనే జంకుతున్నారు. తప్పనిసరిగా ఉద్యోగాలు, పనులకు వెళ్లేవారు మినహా.. మిగతావారు ఇళ్లకే పరిమితమవుతున్నారు.

## తెలంగాణలో భారీగా ఉద్యోగాల భర్తీ

### ఏకంగా 15,982 పోస్టులు, మహిళలకు మాత్రమే ఛాన్స్

**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులైన మహిళలకు ముఖ్యగమనిక.. త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రారంభంకానుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో భారీగా ఉద్యోగలను భర్తీ చేయనున్నారు.. మొత్తం 15,982 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ పోస్టుల భర్తీకి ఈ ఏడాదిలోనే నోటిఫికేషన్ జారీ చేయనునున్నారు. అంగన్‌వాడీలలో కొంతమందికి ప్రమోషన్లు, మరికొందరు రిటైర్ అవుతున్నారు. ఈ మేరకు 2025-2026నాటికి ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుంటున్నారు. 2025-26 ఏడాది నాటికి పదోన్నతులు, పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలను పరిగణనలోకి తీసుకున్నారు. కొత్తగా ఏర్పడిన 708 ఉద్యోగాలను కూడా కలిపి 15,982 పోస్టులు భర్తీ చేయనున్నారు.వీటిలో హెల్పర్స్ పోస్టులు 12,882 ఉన్నాయి.. టీచర్ పోస్టులు 3,100 ఉన్నాయి.



రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటే.. సుమారు 71,562 మంది పనిచేస్తున్నారు. వీరిలో టీచర్లు, వర్కర్లు ఉన్నారు.అంగన్‌వాడీలలో గత మూడేళ్లుగా పదవీ విరమణ, సిబ్బందికి సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు వచ్చాయి.

## ఆధ్యాత్మికత ముసుగులో భారీ దోపిడీ

### బాబా అశోక్ ఖారత్‌ను అరెస్ట్ చేసిన ఈడీ



# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం: హరీష్ రావు సంచలన ప్రకటన



న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం): తెలంగాణ రాజకీయాల్లో 'ఫ్యూచర్ సిటీ', 'ఫార్మా సిటీ' ప్రాజెక్టుల చుట్టూ అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న హరీశ్ రావు అక్కడ మీడియాతో మాట్లాడాతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 'ఫ్యూచర్ సిటీ'ని రద్దు చేస్తామని సంచలన ప్రకటన చేశారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే వచ్చిన వెంటనే గతంలో ఉన్న 'ఫార్మా సిటీ' ప్రాజెక్టును మళ్లీ రీస్టోర్ (పునరుద్ధరిస్తాం) చేస్తాం. ఫార్మా సిటీ గనుక వస్తే లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కానీ, ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే ఆ పేరు ఎక్కడ బీఆర్ఎస్‌కు వస్తుందోననే ఈర్ష్యతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోంది. ఎవరేం చేసినా, అక్కడ ఉన్నది ఉన్నట్టుగా ఫార్మా సిటీనే వస్తుందని రాసి పెట్టుకోండి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అది ఫార్మా కాదు.. ఫ్యూచర్ కాదు.. 'ఫార్మర్స్ సిటీ': రఘునందన్ రావు కౌంటర్

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామన్న హరీష్ రావు ప్రకటనపై మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. అది ఫార్మా సిటీనో, ఫ్యూచర్ సిటీనో కాదని.. అసలైన 'ఫార్మర్స్ సిటీ' (రైతుల నగరం) అని ఆయన కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చారు. కేవలం ప్రాజెక్టుల పేర్ల కోసం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పాకులాడుతున్నాయని విమర్శించారు. రఘునందన్ రావు మాట్లాడుతూ.. "పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్. అక్కడ ఒక్క కంపెనీనైనా ఎందుకు పూర్తి చేయలేకపోయింది? ఆ ప్రాంతంలో పెట్టుబడులు వస్తాయని, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం గతంలో పర్యావరణ అనుమతులు ఇచ్చింది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే.. ఆ ప్రాంతాన్ని మొదట 'ఫార్మర్స్ సిటీ'గా, ఆ తర్వాతే 'ఫార్మా సిటీ', 'ఫ్యూచర్ సిటీ'గా సమగ్రంగా తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. ఒకవైపు ఫార్మా సిటీ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ కింద మార్చుతోందన్న ఆరోపణలు. మరోవైపు ఫ్యూచర్ సిటీ రద్దుపై బీఆర్ఎస్ హెచ్చరికలు, వీటన్నింటి నడుమ రైతుల పక్షాన బీజేపీ నిలబడతామనడంతో తెలంగాణలో ల్యాండ్ పాలిటిక్స్ మరింత హీటెక్కాయి.

# 'ప్రజలపై ఆర్థిక ఒత్తిడి పడొద్దు'

## కీలక రంగాలపై ప్రధాని మోడీ స్పెషల్ ఫోకస్!

మొదటి పేజీ తరువాయి

సంస్కరణలపై దిశానిర్దేశం

అన్ని శాఖల్లో పరిపాలనా సంస్కరణల ఆవశ్యకత చాలా ఉందని ప్రధాని మోడీ నొక్కిచెప్పారు. ప్రభుత్వ పాలన అనేది కేవలం ప్రజల సంక్షేమం, పౌరుల సౌకర్యం చుట్టూనే సాగాలని స్పష్టం చేశారు. ఫైళ్ల కదలికలో వేగం పెంచాలని, అనవసరమైన ఆలస్యానికి తావులేకుండా ప్రభుత్వ పనితీరులో మరింత సమర్థతను ప్రదర్శించాలని మంత్రులను ఆదేశించారు. ప్రతి స్థాయిలోనూ నిబంధనలను సరళీకృతం చేస్తూ, తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. అంచనాల్లో వెనుకబడిన శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, క్షేత్రస్థాయిలో విధానాలను బలోపేతం చేయాలని ప్రధాని సూచించినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. అలాగే మంత్రులు కాంట్రవర్సీలకు దూరంగా ఉండి, ప్రజలకు ముఖ్యమైన అంశాలపై ప్రత్యేకమైన ఫోకస్ పెట్టాలని సూచించినట్లు తెలిపాయి. పశ్చిమాసియా సంక్షోభంపై..

ఈ భేటీలో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, దాని వల్ల ఎనర్జీ రంగంపై పడుతున్న ఒత్తిడిని ప్రధాని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ప్రజలపై ఈ ఆర్థిక ఒత్తిడి సాధ్యమైనంత తక్కువ ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పిన ఆయన.. ఎనర్జీ, వ్యవసాయం, ఎరువులు, ఏవియేషన్, షిప్పింగ్, రవాణా తదితర కీలక రంగాలపై ప్రత్యేకంగా చర్చలు జరిపారని సమాచారం. అలాగే గడిచిన 12 ఏళ్ల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోడీ ఐదు దేశాల పర్యటనకు సంబంధించిన వివరాలను, దీంట్లో సాధించిన కీలక ఫలితాలను మంత్రిమండలికి విదేశాంగ మంత్రి జైశంకర్ వివరించారు. ఈ అంతర్జాతీయ పర్యటన విజయవంతం కావడంపై, అలాగే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయంపై కేంద్ర మంత్రులంతా ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. కాగా, ఇంధనం, రక్షణ, వాణిజ్యం, కీలక ఖనిజాల రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాల్లో పర్యటించిన ప్రధాని.. గురువారం నాడు ఢిల్లీ చేరుకున్నారు.

కేబినెట్ ప్రక్షాళన?

ఏడాది తర్వాత నిర్వహించిన కేంద్రమంత్రి మండలి సమావేశంలో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని, కొందరు మంత్రులకు ఉద్వాసన పలికి కొత్త ముఖాలను కేబినెట్‌లోకి తీసుకుంటారనే ప్రచారం జోరుగా జరిగింది. అయితే, బయటికి సమాచారం మాత్రం మంత్రుల పర్ఫార్మెన్స్, పశ్చిమాసియా సవాళ్లపై దీర్ఘ చర్చ జరిగినట్టు వస్తున్నది. కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై పెద్దగా సమాచారం రాలేదు. ఒకవేళ అలాంటి నిర్ణయాలు తీసుకుంటే ఒకట్రెండు నెలల్లో ఆ మార్పులు చోటుచేసుకోవచ్చనే చర్చ జరుగుతున్నది.

భారత్‌కు అవసరమైన చమురు అందిస్తాం: అమెరికా

భారత్‌కు ఎంత కావాలంటే అంత ఇంధనం అమ్మేందుకు అమెరికా సిద్ధంగా ఉందని యూఎస్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో అన్నారు. శనివారం నాడు తొలిసారి భారత పర్యటనకు వస్తున్న రూబియో.. ఇండియాకు మరింత పెద్ద ఇంధన సప్లయర్‌గా మారేందుకు యూఎస్ అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో చమురు మార్కెట్‌లో అనిశ్చితి నెలకొన్న వేళ ఆయన అ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'భారత్ ఎంత కొంటే అంత ఇంధనం అమ్మాలని అనుకుంటున్నాం. ప్రస్తుతం యూఎస్‌లో ఉత్పత్తి, ఎగుమతి చరిత్రాత్మక స్థాయిలో జరుగుతోంది. కాబట్టి మేం వారితో మరింత బిజినెస్ చేయాలనుకుంటున్నాం. దానికోసం చర్చలు కూడా కొంతకాలంగా జరుగుతున్నాయి. భారత దిగుమతుల్లో మేం మరింత పెద్ద పార్ట్ కావాలనుకుంటున్నాం' అని చెప్పారు. భారత్ తమకు చాలాగొప్ప భాగస్వామి అని, కాబట్టి ఈ పర్యటన చాలా ముఖ్యమని అన్నారు. మే 23 నుంచి 26 వరకు భారత్‌లో మూడ్రోజులు పర్యటించనున్న రూబియో.. కోల్‌కతా, ఆగ్రా, జైపూర్, న్యూఢిల్లీని సందర్శిస్తారు. ఎనర్జీ, డిఫెన్స్, ట్రేడ్, భద్రతలో భాగస్వామ్యంపై ఈ పర్యటనలో చర్చలు జరుగుతాయని అమెరికా అధికారులు తెలిపారు. కాగా, వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగెజ్ వచ్చేవారం భారత్‌కు రానున్నట్టు చెప్పారు.

# నేపాల్ గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక సిట్ ఉత్తర్వులు జారీ చేసిన సీపీ సజ్జనార్



న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం): చోరీలు, దోపిడీలతో నగర ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న నేపాల్ దేశానికి చెందిన ముఠాలను పట్టుకునేందుకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సిట్(స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్)ను ఏర్పాటు చేశారు. ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ డానియల్ శాంతి కుమార్ నేతృత్వంలో ఈ సిట్ పనిచేస్తుందని సీపీ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు ఎస్ఐలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్‌లు, 17 మంది కానిస్టేబుల్‌లు ఈ సిట్‌లో పని చేయనున్నారు. ఈ టీం ఇప్పుడు ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ ఐపీఎస్ భార్యను హత్య చేసి పరారీలో ఉన్న నేపాలి కల్పనా గ్యాంగ్‌తో ఇతర నేరాల్లో నిందితులుగా ఉన్న నేపాలి క్రిమినల్స్‌ను పట్టుకునేందుకు ఈ సిట్ నిరంతరం పనిచేస్తుందని పోలీస్ అధికారులు తెలిపారు. పలు సంచలనం రేపిన సంఘటనలకు పాల్పడిన నేపాలి క్రిమినల్స్ తప్పించుకుని తిరుగుతు పోలీసులకు పెద్ద సవాల్ విసురుతున్నారు.

# ఆధ్యాత్మికత ముసుగులో భారీ దోపిడీ బాబా అశోక్ ఖారత్‌ను అరెస్ట్ చేసిన ఈడీ




న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం): ఆధ్యాత్మికత, మతపరమైన ఆచారాల ముసుగులో వసూళ్లు, మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న స్వయం ప్రకటిత దొంగ బాబా అశోక్ ఖారత్ ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఆయనకు ముంబైలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు అతనికి మే 26 వరకు ఈడీ కస్టడీ విధించింది. అయితే, ఈ ఏడాది మార్చిలో నాసిక్ పోలీసులు ఓ మహిళపై అత్యాచారం, మతపరమైన ఆచారాల పేరుతో పలువురిని దోపిడీ చేసినందుకు అశోక్ ఖారత్‌ను అరెస్ట్ చేసిన నేపథ్యంలో మనీలాండరింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అశోక్ ఖారత్ తనను తాను శివుడి అవతారంగా చెప్పుకుంటూ భక్తులను నమ్మించేవాడు. కేవలం ఒకే ఒక్క బాధితుడి నుంచి ఏకంగా రూ.5.62 కోట్లను వసూలు చేసి, ఆ డబ్బుతో లగ్జరీ మెర్సిడెస్ కారు, విదేశీ పర్యటనలు, అమెరికాలో విలాసవంతమైన వైద్య చికిత్స, ఫామ్‌హౌస్‌లను కట్టినట్లగా చేసినట్లు ఈడీ గుర్తించింది.

బినామీ ఖాతాలతో మనీలాండరింగ్..

అయితే, బాబా అశోక్ కారత్ తన ఆర్థిక అక్రమాలు బయటపడకుండా జాగ్రత్త పడ్డాడు. వేరే వారి పేర్లతో ప్రాక్సీ, బినామీ బ్యాంక్ ఖాతాలు, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలను తెరిచి, బాధితుల నుంచి వసూలు చేసిన బ్లాక్ మనీని ఆయా ఖాతాల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా మార్చి విత్‌డ్రా చేశాడని తేలింది. ఈడీ దాడుల్లో రూ.13.92 కోట్ల నగదు, 5,500 అమెరికన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.5.11 లక్షలు, రూ.1.12 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రూ.2.25 కోట్ల బ్యాంక్ బ్యాలెన్స్, విలాసవంతమైన మెర్సిడెస్ బెంజ్ కారు సీజ్ చేశారు.

# వైసీపీకి కొత్త పేరు పెట్టిన లోకేష్

మొదటి పేజీ తరువాయి



**న్యూస్ డెస్క్, 22 మే (తెలుగు గళం):** మంత్రి నారాలోకేష్ మరోసారి వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి కొత్తగా తాను గొడ్డలి పార్టీ అని పేరు పెట్టినట్టు చెప్పారు. దానికి జగన్ ఫీల్ అయ్యారని, కానీ రప్పారప్పా అన్నది మీరే కదా అని ప్రశ్నించారు. జగన్ సినిమా చూపిస్తే ఎండ్ కార్డ్ వేసే బాధ్యత పసుపు సైనికులది అని వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరిని జగన్ మేనమామ చంపేసి, తమపై కేసులు పెడతామని బెదిరించారన్నారు.

జగన్ కు ఛీటింగ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వొచ్చన్నారు. బయట ముద్దులు పెట్టి లోపల గొడ్డలి పోట్లు వేస్తారని, జగన్ అద్భుత నటనకు భాస్కర్ అవార్డు గ్యారంటీ అంటూ ఎద్దేవా చేశారు.

కూటమి మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ సైకోలు కుట్ర చేస్తున్నారంటూ మండిపడ్డారు. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్మోహన్ రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి, చెల్లిని తరిమేశారని, బాబాయిని లేపేసి మరో చెల్లి కుటుంబానికి అన్యాయం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత జిల్లాను, నియోజకవర్గాన్ని మోసం చేశారని, 2019లో సొంత బాబాయిని లేపేశారన్నారు. గుండెపోటు అన్నారు, తర్వాత గొడ్డలివేటు బయటకు వచ్చిందని వ్యాఖ్యానించారు. తర్వాత దొంగపేపర్ లో నారాసుర రక్తచరిత్ర అని రాసి చంద్రబాబు చేతిలో కత్తి పెట్టి ఫొటో వేశారని అన్నారు. జగన్ ఎంత మోసగాడో ప్రజలకు అర్థమైందని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో భారీగా ఉద్యోగాల భర్తీ

## ఏకంగా 15,982 పోస్టులు, మహిళలకు మాత్రమే ఛాన్స్

మొదటి పేజీ తరువాయి

కొంతమందికి వేరే శాఖలలో శాశ్వత ఉద్యోగాలు రావడంతో ఖాళీలు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో 22.33శాతం పోస్టులు ఖాళీ అయ్యాయి. త్వరలో శిశు సంక్షేమ శాఖ విద్యార్హతలు, నియామక విధానంపై క్లారిటీ ఇవ్వనుంది. ముందుగా అంగన్‌వాడీలలో కొత్త నియామక విధానానికి ఆమోదం తెలిపి.. ఆ తర్వాత జిల్లాల వారీగా నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. అంగన్‌వాడీల్లో ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటుగా 9వేల కేంద్రాలకు కరెంట్ కనెక్షన్లు, 7,700 వేల కేంద్రాలకు మరుగుదొడ్డి, మరో 5 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆర్వో ప్లాంట్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తారు. 3,300 కేంద్రాలకు తాగునీటి సదుపాయం కల్పించనున్నారు. వెయ్యి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు. మొత్తం మీద తెలంగాణ సర్కార్ ఈ ఏడాది అంగన్‌వాడీల్లో ఉద్యోగాలను భర్తీ చేయనుంది. తెలంగాణలో నిరుద్యోగ మహిళలకు ఇది చక్కనైన అవకాశం.. త్వరలోనే ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేయనుంది. రాష్ట్రంలో ఈసారి ఏకంగా 15,982 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# మహిళా శక్తికి ప్రజా పాలన అండ వారం రోజుల మహిళా వారోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

**మే 25న సౌర విద్యుత్ ప్లాంట్లు, ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు**

- వికారాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, అసిఫాబాద్ ప్రాంతాల్లో 0.5 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్ల ప్రారంభం.
- మహిళా సంఘాలచే నడిచే 450 ఆర్టీసీ బస్సుల ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం.
- మహిళా సంఘాలకు బ్యాకింగ్ లోన్లు, వడ్డీ లేని రుణాలు విడుదల, ఉత్తమ సంఘాల సత్కారం.
- 2026-27 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన.

మే 26 సామాజిక సమీకరణ దినం

- దివ్యాంగులు, వృద్ధ మహిళల ఎస్‌హెచ్‌జీల ఏర్పాటు.
- టీన్ ఏజ్ బాలికలతో మాక్ పార్లమెంట్ నిర్వహణ.

మే 28 మౌలిక వసతుల నిర్మాణ కార్యక్రమాలు

- మహిళా సంఘ భవనాలు, వర్క్ షెడ్లు, మహిళా గోదాముల నిర్మాణాలకు శంకుస్థాపనలు.
- భూమి పూజలు, పనుల ప్రారంభోత్సవాలు.

**మే 29 రుణమేళాలు, జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్**

- హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంక్యుబేటర్ ప్రోగ్రాం ప్రారంభం.
- మండల స్థాయిలో రుణమేళాలు.
- మండల సమాఖ్యల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు.
- కోళ్ల పెంపకం యూనిట్లు-500, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటు.

**మే 30, 31 మహిళల భద్రత, మౌలిక వసతుల ప్రారంభోత్సవాలు**

- జిల్లా మహిళా సమాఖ్య భవనాల ప్రారంభం.
- గుర్తించిన ప్రాంతాల్లో పెట్రోల్ పంపులకు భూమిపూజలు.
- జిల్లా సమాఖ్యల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు.
- టీన్ ఏజ్ బాలికలకు సైకిళ్ల పంపిణీ.
- అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకున్న మహిళలకు సత్కారం.
- పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

# కోస్తాకు అత్యంత ఎండల ముప్పు.. హెచ్చరించిన ఐఎండీ

మొదటి పేజీ తరువాయి



రాత్రివేళల్లోనూ వేడి తగ్గకపోవడంతో చెమటలతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిడుగులాంటి వార్త చెప్పింది.

కోస్తాంధ్రలో ఈ నెల 26వ తేదీ వరకూ ప్రచండ ఎండలు ఉంటాయని హెచ్చరించింది. మరో ఐదురోజులపాటు అతి తీవ్రమైన వడగాలులు, దక్షిణ కోస్తాలో అత్యధిక వేడి వాతావరణం ఉంటుందని తెలిపింది. ఈ క్రమంలో దక్షిణ కోస్తాలో 8 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. శ్రీకాకుళం, విజయనగరం మినహా అన్ని జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ సీజన్లో బాపట్లలో సాధారణంకంటే 7.4 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది.

మరోవైపు తెలంగాణలోనూ పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకూ రాష్ట్రంలో తీవ్ర వడగాలులు వీస్తాయని, ఖమ్మం, పెద్దపల్లి జిల్లాల్లో హీట్ వేవ్ మరింత పెరుగుతుందని హెచ్చరించింది. ఈ రెండు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్సున్నట్లు పేర్కొంది. కొన్ని జిల్లాల్లో మాత్రం తేలికపాటి వర్షాలు పడతాయని, రెండు మూడ్రోజుల్లో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని చెప్పింది. ప్రస్తుతం యూపీ-ఛత్తీస్‌గఢ్- ఒడిశా మీదుగా ద్రోణి కొనసాగుతోందని, ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది.

# దేశంలో మరో సమర శంఖం.. ఏపీతో సహా 24 స్థానాలకు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

జూన్ 8 వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసుకోవచ్చని, మరుసటి రోజైన జూన్ 9న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఉంటుందని ఈసీ స్పష్టం చేసింది. పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు జూన్ 11లోపు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి గడువు విధించారు.

18న తుది ఘట్టం

ఇక జూన్ 18న ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించి, అదేరోజు సాయంత్రం ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించనుంది ఈసీ. ఏపీకి సంబంధించి నాలుగు రాజ్యసభ స్థానాలు ఈ జాబితాలో ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వేడి ఒక్కసారిగా రాజుకుంది. ఈ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

జూన్ 26తో ముగియనున్న నలుగురు సభ్యులు

ఏపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నలుగురు కీలక సభ్యుల పదవీకాలం జూన్ 26తో ముగియనుండటంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. పదవీకాలం ముగిసే వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త అయోధ్య రామిరెడ్డి, రిలయన్స్ గ్రూప్ ప్రతినిధి పరిమళ్ నత్వానీతో పాటు సీనియర్ నేత పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ఉన్నారు. ఈ నలుగురి స్థానంలో కొత్తగా పెద్దల సభలోకి అడుగుపెట్టబోయే ఆ నలుగురు నాయకులు ఎవరనే ఉత్కంఠ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# కాక్‌రోచ్ జనతా పార్టీలో ప్రకాష్ రాజ్ ఎంట్రీ..

మొదటి పేజీ తరువాయి




ఈ వీడియోలో ప్రకాష్ రాజ్ ఐస్‌క్రీమ్‌లో మామిడి పండు గుజ్జును కలుపుకుని తింటూ కనిపించారు. దానికి ఆయన పెట్టిన క్యాప్షన్, చేసిన కామెంట్లు ఈ వ్యంగ్య రాజకీయ ఉద్యమానికి మరింత హైప్‌ను తీసుకొచ్చాయి. "బొద్దింకలు మామిడి పండ్లను ఎలా తింటాయో చూడండి" అంటూ ప్రధానమంత్రికి ఇష్టమైన పండుగా చెప్పుకునే మామిడి పండును తింటూ ప్రకాశ్‌రాజ్ ఈ సెటైరికల్ జిల్లేడును విసిరారు. "కాక్‌రోచ్ ఈటింగ్ మ్యాంగోస్.. యమ్మీ" అంటూ #CockroachJantaParty, తన మార్క్ హ్యాష్‌ట్యాగ్ #justasking జత చేసి ఈ వీడియోను పోస్ట్ చేశారు. 61 ఏళ్ల ప్రకాష్ రాజ్ మొదటి నుంచీ ఈ పార్టీ సోషల్ మీడియా అకౌంట్లను ఫాలో అవ్వడమే కాకుండా.. వాటి పోస్టులను షేర్ చేస్తూ యువత గొంతుకను మరింత మందికి చేరువ చేస్తున్నారు.

ఈ సరికొత్త ఆన్‌లైన్ ట్రెండ్ కేవలం ప్రకాష్ రాజ్‌తోనే ఆగిపోలేదు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్, నటీమణులు దియా మీర్జా, ఈషా గుప్తా, ఫాతిమా సనా షేక్, దర్శకుడు కునాల్ కోహ్లీ వంటి పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ కాక్‌రోచ్ జనతా పార్టీ అఫీషియల్ అకౌంట్లను సోషల్ మీడియాలో ఫాలో అవుతున్నారు. డిజిటల్ స్ట్రాటజిస్ట్ అభిజీత్ దీప్కే అనే 30 ఏళ్ల బోస్టన్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ ప్రారంభించిన ఈ వ్యంగ్య ప్రచారం.. ఇంటర్నెట్‌లో ఒక చిన్న జోక్‌లా మొదలై ఇప్పుడు పెను తుఫాన్‌లా మారింది. మే 16న లాంచ్ అయిన ఈ కాక్‌రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజీ.. కేవలం ఆరు రోజుల్లోనే ఏకంగా 20 మిలియన్ల (2 కోట్లు) ఫాలోవర్ల మార్కును దాటేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.

# తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ లైతే పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా?: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి



కానీ, మీరు మాత్రం ఆ మినహాయింపుల్ని ప్రశ్నిస్తున్నారు. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అంశం. విద్యా, ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు మళ్లీ తమ పిల్లలకు రిజర్వేషన్లు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల పరిస్థితి కూడా మారుతుంది. రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరం" అని ఆ పిటిషన్ విచారణలో భాగంగా జస్టిస్ నాగరత్న అన్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొంది సామాజిక, ఆర్థిక సాధికారిత తర్వాత తమ కుటుంబంలోని తర్వాతి తరానికి అదే రిజర్వేషన్ పొందే విషయంలో ఎవరికి వారు పునః పరిశీలించుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.

# నైజీరియా దేశం దాతలు తెలంగాణలో సేవకు చేయూత

## కొడకండ్ల చలివేంద్రానికి దాతగా బంధు వెంకన్న

తెలుగు గళం న్యూస్ జనగామ మే22

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం రోజు మజ్జిగ దాతగా నైజీరియాలో స్థిరపడి ఉద్యోగం చేస్తున్న మహబూబాబాద్ జిల్లా వడ్డెకొత్త గ్రామానికి చెందిన బంధు వెంకన్న 250 మందికి మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహాయం అందించారు.తెలంగాణ నుంచి నైజీరియాకు వెళ్లి స్థిరపడినప్పటికీ, తన పుట్టిన గడ్డ ప్రజల పట్ల ప్రేమతో సేవా కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. 43 డిగ్రీల తీవ్ర ఎండల్లో బాటసారులు, కూలీలు, విద్యార్థులు, వాహనదారులు చలివేంద్రంలో చల్లని మజ్జిగ తాగి ఉపశమనం పొందుతున్నారు.వేలాది మంది ఉచిత నీరు, మజ్జిగ సేవలను వినియోగించుకుంటూ దాతలను, ఫౌండేషన్ సభ్యులను దీవిస్తున్నారు.ఈ సందర్భంగా డా. పెదపూడి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వాటర్ సర్వీస్ ఈ రోజుతో 33వ రోజుకు చేరుకుందని, మజ్జిగ పంపిణీ కార్యక్రమం 21వ రోజుకు చేరుకుందని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 80 మంది దాతలు ఈ సేవా కార్యక్రమానికి అండగా నిలవడం సంతోషకరమన్నారు.అలాగే ఫౌండేషన్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు, యువత, సేవాభావం కలిగిన వ్యక్తులు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ సహకరిస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ముఖ్యంగా అయ్యప్ప మెస్ దగడు సాయి ప్రతిరోజూ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయమన్నారు.సేవా కార్యక్రమానికి సహకరించిన





బంధు వెంకన్నకు ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మే 30న ఆల్ హామాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాస్

తెలుగు గళం న్యూస్ జనగామ మే22




ఈనెల 30న జనగామ జిల్లా కేంద్రంలో ఆల్ హామాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామని ఈ మహాసభ ను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర మహాసభ సన్నహాక సమావేశానికి రాపర్తి రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రకాల పనులు చేస్తున్న హమాలి కార్మికులు సుమారు 5 లక్షల మంది ఉన్నారని వీరి సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.హామాలి కార్మికులు లేకుంటే ఈ సమాజమే ముందుకు పోదు అన్నారు.సరుకుల ఉత్పత్తిలో పంపిణీలో వీరి శ్రమ కీలకమన్నారు.ప్రభుత్వాలు మారిన వీరి బ్రతుకులు మారలేదన్నారు.సంక్షేమానికి హమాలి ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాలలో అనేకమంది కార్మికులు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రమాదంలో మరణించిన హామాలి కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.సామాజిక భద్రత చట్టం చేయాలని వై వృద్ధాప్యంలో పనిచేయాలని స్థితిలో ఉన్నారు వారికి నెలకు 9000 రూపాయలు ఇవ్వాలన్నారు.అర్హులైన అమాలి కార్మిక కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు.ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హామాలీలకు పని ప్రదేశంలో కనీస సదుపాయాలు కల్పించాలన్నారు.హామాలీలకు రేట్లు ప్రభుత్వమే చెల్లించాలన్నారు.తాడు మాములు ఇవ్వాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా అమాలి కార్మికులు ఎదుర్కొంటున్న అనే సమస్యలను ఈ రాష్ట్ర మహాసభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా పోరాటాలు రూపకల్పన చేస్తామని పేర్కొన్నారు మహాసభ విజయవంతనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై సిఐటియూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి హామాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ విజయవంతానికి సిఐటియు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న అన్నెబోయిన రాజు బైరగోని బాలరాజ్ గంగరబోయిన మల్లేష్ రాజు కచ్చగాళ్ళ వెంకటేష్ భాస్కర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశు విహార్ ఆయమ్మల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించిన ఆయమ్మలు







తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ మే22

హైదరాబాద్ జిల్లా యూసఫ్‌గూడ ప్రాంతంలోని శిశు విహార్‌లో గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సుమారు 130 మంది ఆయమ్మలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.చిన్నారులను సొంత పిల్లలకన్నా ఎక్కువ ప్రేమతో చూసుకుంటూ ఆరోగ్యం, భద్రత, సంరక్షణ బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ తమకు కనీస ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయమ్మలు ప్రభుత్వం ముందు పలు డిమాండ్లు ఉంచారు. అంగన్‌వాడీ వర్కర్ల మాదిరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రతి నెల జీతాలను 7వ తేదీలోపు చెల్లించాలని, ప్రతి సంవత్సరం యూనిఫార్మ్ అందించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆయమ్మలకు ఉద్యోగ భద్రత కల్పించి గౌరవప్రదమైన జీవనం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ సమస్యలను త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ డిమాండ్లపై సన్నీ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రతో ఫోన్‌లో మాట్లాడగా, సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాపర్తి అశోక్‌తో పాటు నాయకులు శ్యామలీల, పద్మ, ఆదిలక్ష్మి, శకుంతలమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మహిళా మృతి

## పర్వతగిరిలో విషాదం-ఎంజీఎంలో చికిత్స పొందుతూ కన్నుమూత



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 22

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది.జీవనోపాధి కోసం కొంతకాలం క్రితం పర్వతగిరికి వలస వచ్చిన కూలీ మహిళ వడదెబ్బకు గురై మృతి చెందింది.దీక్షకుంట్ల గ్రామానికి చెందిన చిర్రబోయిన అరుణ (45),భర్త మల్లయ్యతో కలిసి ఉపాధి కోసం పర్వతగిరికి వచ్చి ఇక్కడే స్థిరపడింది.రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తున్న ఆమె,రోజులాగే కూలి పనికి వెళ్లింది.అయితే తీవ్ర ఎండల కారణంగా పని సమయంలో వడదెబ్బకు గురై అరుణ అస్వస్థతకు లోనైంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అరుణ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.అరుణ అకాల మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


స్థానికుల విజ్ఞప్తి: తీవ్ర ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు, కూలి పనులకు వెళ్లే కార్మికులకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,పని వేళలను ఉదయం పూటకు మార్చాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# ఖాకీ చాటుకున్న కరుణ

## ఆపదలో ఆదుకున్న హసన్‌పర్తి సీఐ మహేందర్







తెలుగు గళం న్యూస్ హన్మకొండ మే22

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఘటన చోటుచేసుకుంది.గుంటూరుపల్లి గ్రామపంచాయతీలో రైతులతో సమావేశం ముగించుకుని తిరిగి వస్తున్న హసన్‌పర్తి సీఐ మహేందర్, ఓఆర్ఆర్ సమీపంలో ప్రమాదానికి గురై రోడ్డుపై విలవిల్లాడుతున్న దంపతులను చూసి వెంటనే స్పందించారు.ఏనుమాముల మార్కెట్ నుంచి మిర్చి తీసుకుని ఎక్సెల్ ద్విచక్రవాహనంపై గుంటూరుపల్లికి వస్తున్న మడిపల్లి పద్మ, వెంకటస్వామి దంపతులకు మార్గమధ్యలో ప్రమాదం జరిగింది. పద్మ కట్టుకున్న చీర వెనుక చక్రంలో ఇరుక్కుపోవడంతో బండి అదుపుతప్పి ఇద్దరూ రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు.అదే సమయంలో అక్కడికి చేరుకున్న సీఐ మహేందర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా క్షతగాత్రులను స్వయంగా పోలీసు వాహనంలో ఎక్కించుకుని హసన్‌పర్తి ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకుని తన మానవత్వాన్ని చాటుకున్నారు.నిత్యం కఠినంగా కనిపించే ఖాకీ దుస్తుల వెనుక కూడా అపారమైన సేవాభావం, మానవత్వం దాగి ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఆపదలో అండగా నిలిచిన సీఐ మహేందర్ సేవాతత్పరతపై స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి మహిళ మృతి

## పర్వతగిరి పోలీసులు కేసు నమోదు



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 22

వరంగల్ జిల్లా: కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన మహిళ చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందిన ఘటన పర్వతగిరి మండలం చింత నెక్కొండలో చోటుచేసుకుంది. చింతనెక్కొండకు చెందిన ఆటో డ్రైవర్ కుంట సతీష్ (38) ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.తన తల్లి కుంట నాగలక్ష్మి (57) గత 8 నెలలుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఎన్ని మందులు వాడినా నొప్పి తగ్గలేదు.ఈ క్రమంలో మే 21న కుటుంబ సభ్యులంతా పొలం పనులకు వెళ్లారు.ఇంట్లో ఒంటరిగా ఉన్న నాగలక్ష్మి కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మే 22న ఉదయం 7:20 గంటలకు నాగలక్ష్మి మృతి చెందింది.

మృతురాలి కొడుకు సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలి: రాజనాల శ్రీహరి



తెలుగు గళం న్యూస్ వరంగల్ మే22

వరంగల్‌లో శుక్రవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీన హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్‌లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రెండున్నర సంవత్సరాల పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందుండి నడిపించేందుకు వేం నరేందర్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. ఆ సేవలను గుర్తించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఆయనను రాజ్యసభ సభ్యునిగా నియమించారని పేర్కొన్నారు.చట్టసభల్లో కేంద్ర ప్రభుత్వ అవినీతి పాలనను ఎండగట్టే నాయకత్వం వేం నరేందర్ రెడ్డిదని రాజనాల శ్రీహరి అన్నారు.సన్మాన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, సోలా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు వేధిస్తున్నారంటూ ఐజి నీ ఆశ్రయించిన ఖమ్మం మహిళా

## 65 లక్షల సివిల్ పంచాయతీలో పోలీసు అధికారులు

**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 22, ఖమ్మం జిల్లా :**


ఖమ్మం నగరానికి చెందిన ఓ మహిళ ఖమ్మం పోలీసులు తనని వేధిస్తున్నారు అంటూ, ఐజి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ అధికారి దగ్గర ఫిర్యాదు చేయడం జరిగినది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం నగరానికి చెందిన నల్లమోతు కుసుమ భర్త వీరబాబులు తనను వేధిస్తున్నారంటూ, ఐ.జి ని కలవడం జరిగినది 2016- 17 సంవత్సరంలో ఏన్కూరు గ్రామానికి చెందిన, భువనేశ్వర్ రాజు, వీరబాబులు కలిసి కాంట్రాక్టు వర్కులు నిర్వహించి, కాంట్రాక్టు వర్క్ ల బిల్లులు రాక గొడవలు పడుతుండగా, భువన్ కుమార్ కు సమీప బంధువైన ఖమ్మం నగరానికి చెందిన మహిళ మధ్యవర్తిత్వం వహించి, 2025 సంవత్సరం 65 లక్షల రూపాయలకు గాను షూరిటీగా వందరూపాయల బాండ్ పై భువనేశ్వర్ రాజు చెల్లించకపోతే నేను చెల్లించగలనంటూ, ఇష్టపూర్తిగా అగ్రిమెంట్ చేసుకోగా సకాలంలో బిల్లును రాక ఇబ్బంది పడే సమయంలో రంగంలో దిగిన సెటిల్మెంట్ బాసు ఓ మినిస్టర్ కొడుకు ద్వారా పలు పోలీస్ స్టేషన్లకు పిలిపించి, బాధిత మహిళను ఇబ్బంది పెడుతూ, బాధితురాలిని ఇంట్లో పెట్టి తాళాలు వేసి ఇబ్బందులకు గురిచేసి చంపుతామంటూ, బెదిరించినప్పటికీ ఆశ్రయించిన ఫలితం లేదంటూ బాధిత మహిళ వాపోయింది. మే 11 వ తారీకు ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో పంచాయతీ నిర్వహించగా సదురు మహిళ హాజరు కాకుండా 12వ తారీకు ఐజి సంప్రదించగా ఐజి టౌన్ ఏసిపి తో మాట్లాడి పంపించారు.

తిరిగి మళ్లీ అర్బన్ పోలీస్ స్టేషన్ లో సదరు మహిళ నల్లమోతు కుసుమ, వీరబాబులు ఫిర్యాదు చేయడంతో మరొకమారు పోలీసులు తనను పోలీస్ స్టేషన్ కి రావాల్సిందిగా సూచించడంతో గత్యంతరం లేక ఐజి సంప్రదించింది. ఇట్టి విషయంపై స్పందించిన ఐజి ఖమ్మం పోలీస్ కమిషనర్ కు సిఫారసు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు నిర్వహించకూడదు, ఆస్తి తగాదాలు, భూ వివాదాల సమస్యలు వంటి సివిల్ వివాదాలను పరిష్కరించే అధికారం పోలీసులకు లేదు, సివిల్ పంచాయితీలు పూర్తిగా కోర్టు పరిధిలోకి వస్తాయి. అయినప్పటికీ, పోలీసులు పోలీస్ స్టేషన్లలో సివిల్ పంచాయితీలు నిర్వహిస్తే అది చట్టవిరుద్ధం. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, సివిల్ వివాదాలను పరిష్కరించే అధికారం కేవలం సివిల్ కోర్టులకు మాత్రమే ఉంటుంది.

# పట్టా భూమిలో అక్రమ ఇసుక తవ్వకాలు

### -తహసీల్దార్‌కు బాధితుడి ఫిర్యాదు

### రాత్రివేళల్లో జేసీబీలతో తరలింపు- సర్పంచ్ సహా పలువురిపై ఆరోపణలు



**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 22**

వరంగల్ జిల్లా: పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో రైతు పట్టా భూమిలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయంటూ బాధితుడు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన బానోత్ యాకుబ్ తన ఫిర్యాదులో కల్లెడ శివారు ఆకేరు వాగు సమీపంలో ఉన్న తన పట్టా భూమిలో కొందరు వ్యక్తులు రాత్రివేళల్లో జేసీబీ సాయంతో అక్రమంగా ఇసుక తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమ కార్య కలాపాల్లో గ్రామ సర్పంచ్ ధర్మసోత్ తిరుపతి, బానోత్ నవీన్, బానోత్ పూల్‌సింగ్ తదితరులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని యాకుబ్ ఆవేదన వ్యక్తం చేశారు.

**కుటుంబానికి బెదిరింపులు**

అక్రమ ఇసుక దందాను బయటపెడుతున్నందుకు తమ కుటుంబాన్ని బెదిరిస్తున్నారని బాధితుడు వాపోయారు. ఇంట్లో మహిళలను అసభ్య పదజాలంతో దూషించి, కర్రలు, గొడ్డళ్లతో భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. ప్రాణభయంతో కుటుంబ సభ్యులు ఇంట్లోనే దాక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి డిమాండ్ ఈ ఘటనపై పోలీసులు,రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని యాకుబ్ కోరారు. అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న జేసీబీ,ట్రాక్టర్లను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మండుతున్న ఎండలకు గ్రీన్ పందిళ్లు



### అన్నారం దర్గా భక్తులకు నీడ కల్పించిన దుకాణదారులు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి, మే 22**

వరంగల్ జిల్లా:పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్రా స్థలం అన్నారం యాకుబ్ షా వలి బాబా దర్గాకు వెళ్లే భక్తులకు ఎండ నుంచి ఉపశమనం కలిగించేందుకు స్థానిక దుకాణదారులు ముందుకొచ్చారు. దర్గాకు వెళ్లే ప్రధాన రోడ్డుపై గ్రీన్ పందిళ్లను ఏర్పాటు చేశారు.బాబా దర్శనానికి వచ్చే భక్తులు తాము వండుకున్న నైవేద్యాన్ని తలపై పెట్టుకుని, చెప్పులు లేకుండా కాలినడకన వెళ్లడం ఇక్కడ ఆనవాయితీ. మండుతున్న ఎండల్లో కాళ్లు కాలుతున్నా భక్తులు ఈ నియమాన్ని పాటిస్తారు. భక్తుల కష్టాన్ని గమనించిన దుకాణదారులు స్వచ్ఛందంగా రోడ్డు వెంట గ్రీన్ పందిళ్లు వేశారు. దీంతో భక్తులు ఎండ తాపానికి గురికాకుండా సేదతీరుతూ దర్శనానికి వెళ్తున్నారు.

పక్కా నిర్మాణాలు చేపట్టాలని భక్తుల డిమాండ్

అన్నారం దర్గా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉంది. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో బోర్డు విఫలమైందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా దర్గాకు వెళ్లే దారి పొడవునా రేకుల షెడ్లతో పక్కా నిర్మాణాలు చేపట్టి, ఎండ,వాన నుంచి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# వడదెబ్బ పట్ల పర్వతగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పర్వతగిరి ఎస్ఐ. బి. ప్రవీణ్



**తెలుగు గళం న్యూస్, పర్వతగిరి / మే 22 :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పర్వతగిరి ఎస్ఐ.బి. ప్రవీణ్ పిలుపునిచ్చారు.

– గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎవరూ అవసరం లేకుండా బయటకు రావద్దని సూచించారు.

**ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు**

1. నీరు ఎక్కువగా తాగాలి దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒక గ్లాసు మంచినీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తాగాలి.
2. వేడి సమయంలో బయటకు వెళ్లొద్దు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగడం మానుకోవాలి. తప్పనిసరి అయితే గొడుగు, టోపీ, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలి.
3. లక్షణాలు గుర్తించాలి తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్లు తిరగడం, చర్మం పొడిబారడం వడదెబ్బ లక్షణాలు. ఇలాంటివి కనిపిస్తే వెంటనే నీడకు చేర్చి, శరీరంపై తడి గుడ్డ వేసి, దగ్గరలోని పిహెసి కి తరలించాలి.
4. పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలి.
5. ఆల్కహాల్, కాఫీ మానేయాలి ఇవి శరీరంలో నీటిని తగ్గిస్తాయి.

పర్వతగిరి మండలం గ్రామంలలో ఎవరికైనా అస్వస్థతగా అనిపిస్తే వెంటనే పంచాయతీ కార్యాలయానికి గానీ , లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ. బి. ప్రవీణ్ కోరారు. ఒక్కరి ప్రాణం పోయినా అది ప్రతి గ్రామానికే నష్టం. అందరూ జాగ్రత్తగా ఉండండి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తండ్రీకుమారులైన ఆలయ అర్చకుల ఆత్మహత్య



**లింగాల గణపురం:** జనగామ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అర్చకులుగా పనిచేస్తున్న తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నారు. గణపురం మండలం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహించే వరయోరు లక్ష్మీనరసింహాచార్యులు, ఆయన కుమారుడు పవన్‌కుమార్ ఆచార్యులు బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆలయ కోనేరులో పడి మృతిచెందినట్లు చెప్పారు. లక్ష్మీనరసింహాచార్యుల భార్య శ్రీదేవి నెల క్రితం అనారోగ్యంతో చనిపోవడం, ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో తండ్రీకుమారులు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనాస్థలాన్ని డీసీపీ రాజమహేంద్ర నాయక్, సీఐ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఎస్సై శ్రావణ్‌కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై తొర్రూర్ పట్టణంలో ప్రత్యేక తనిఖీలు








**తొర్రూరు, 22 మే (తెలుగు గళం):** జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ జాగిలం “మ్యాక్స్” మరియు డాగ్ హ్యాండ్లర్ శివరాజ్ సహాయంతో తొర్రూర్ ఎస్ఐ అంజలి, పోలీస్ సిబ్బంది కలిసి ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలు, పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్. ఐ తెలిపారు. పాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులకు 18 సంవత్సరాల లోపు పిల్లలకు గుట్కా, టొబాకో ఉత్పత్తులు, సిగరెట్లు మరియు ఇతర మత్తు పదార్థాలు విక్రయించరాదని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా మత్తు పదార్థాల అక్రమ రవాణాపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.


# పోలీసులు వేధిస్తున్నారంటూ ఐజి నీ ఆశ్రయించిన ఖమ్మం మహిళా

## 65 లక్షల సివిల్ పంచాయతీలో పోలీసు అధికారులు





దరఖాస్తు.

Date:12/05/2026

IN WARD 12 MAY 2026


**ఖమ్మం, 22 మే (తెలుగు గళం):** ఖమ్మం నగరానికి చెందిన ఓ మహిళ ఖమ్మం పోలీసులు తనని వేధిస్తున్నారు అంటూ ఐజి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ అధికారి దగ్గర ఫిర్యాదు చేయడం జరిగినది. బాధితురాలు తెలిపిన వివరాల; ప్రకారం ఖమ్మం నగరానికి చెందిన నల్లమోతు కుసుమ భర్త వీరబాబులు తనను వేధిస్తున్నారంటూ ఐ.జి ని కలవడం జరిగినది 2016- 17 సంవత్సరంలో ఏన్కూరు గ్రామానికి చెందిన భువనేశ్వర్ రాజు, వీరబాబులు కలిసి కాంట్రాక్టు వర్కులు నిర్వహించి కాంట్రాక్టు వర్క్ ల బిల్లులు రాక గొడవలు పడుతుండగా భువన్ కుమార్ కు సమీప బంధువైన ఖమ్మం నగరానికి చెందిన మహిళ మధ్యవర్తిత్వం వహించి 2025 సంవత్సరం 65 లక్షల రూపాయలకు గాను షూరిటీగా వందరూపాయల బాండ్ పై భువనేశ్వర్ రాజు చెల్లించకపోతే నేను చెల్లించగలంటూ, ఇష్టపూర్తిగా అగ్రిమెంట్ చేసుకోగా సకాలంలో బిల్లును రాక ఇబ్బంది పడే సమయంలో పలు పోలీస్ స్టేషన్లకు పిలిపించి బాధిత మహిళను ఇబ్బంది పెడుతూ, బాధితురాలిని ఇంట్లో పెట్టి తాళాలు వేసి ఇబ్బందులకు గురిచేసి చంపుతామంటూ బెదిరించినప్పటికీ ఆశ్రయించిన ఫలితం లేదంటూ బాధిత మహిళ వాపోయింది. మే 11 వ తారీకు ఖమ్మం టౌన్ ఏసిపి కార్యాలయంలో పంచాయతీ నిర్వహించగా సదురు మహిళ హాజరు కాకుండా 12వ తారీకు ఐజి సంప్రదించగా ఐజి టౌన్ ఏసిపి తో మాట్లాడి పంపించారు. తిరిగి మళ్లీ అర్బన్ పోలీస్ స్టేషన్ లో సదరు మహిళ నల్లమోతు కుసుమ, వీరబాబులు ఫిర్యాదు చేయడంతో మరొకమారు పోలీసులు తనను పోలీస్ స్టేషన్ కి రావాల్సిందిగా సూచించడంతో గచ్చేంతం లేక ఐజి సంప్రదించింది. ఇట్టి విషయంపై స్పందించిన ఐజి ఖమ్మం పోలీస్ కమిషనర్ కు సిఫారసు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్లో సివిల్ పంచాయతీలు నిర్వహించకూడదు: ఆస్తి తగాదాలు, భూ వివాదాల సమస్యలు వంటి సివిల్ వివాదాలను పరిష్కరించే అధికారం పోలీసులకు లేదు. సివిల్ పంచాయితీలు పూర్తిగా కోర్టు పరిధిలోకి వస్తాయి. అయినప్పటికీ, పోలీసులు పోలీస్ స్టేషన్లలో సివిల్ పంచాయితీలు నిర్వహిస్తే అది చట్టవిరుద్ధం. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, సివిల్ వివాదాలను పరిష్కరించే అధికారం కేవలం సివిల్ కోర్టులకు మాత్రమే ఉంటుంది అనే విషయం విధితమే.

దరఖాస్తు.

Date:22/05/2026

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర డిజిపి గారికి నమస్కరించి వ్రాయునది.

ఆర్య,

నేను అనగా కూరపాటి పద్మజ W/O నాగరాజు, వయసు :50, కులం: రాజులు, వృత్తి: గృహిణి. R/O 11- 10-8/25/4 రాపర్తి నగర్ కాలనీ ఖమ్మం అర్బన్, ఖమ్మం జిల్లా. నాకు చెందిన దానను.

ఇట్లు తమ విధేయురాలు
కూరపాటి పద్మజ
Ph:9396208762

## ఖమ్మంలో మే 22 నుండి జూన్ 7 వరకు జోయాలుక్కాస్ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యూవెలరీ షో'



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 22, ఖమ్మం జిల్లా : ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, మే 22 నుండి జూన్ 7, 2026 వరకు ఖమ్మంలోని తన షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం, సొగసు మరియు ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉండనుంది. పెళ్లి సెట్ల నుండి సమకాలీన డైలీ వేర్ ఆభరణాల వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వతమైన సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే వస్తువులు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. జాయ్‌అలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ & ఎండి డాక్టర్ జాయ్ అలుక్కాస్ ఇలా అన్నారు:

'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది డైమండ్స్ యొక్క శాశ్వత ఆకర్షణకు మరియు జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. ఖమ్మం మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్‌లో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు చక్కటి నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది." ఈ సందర్భంగా, ప్రదర్శన సమయంలో రూ. 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది.

'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' జూన్ 7, 2026 వరకు ప్రత్యేకంగా జాయ్‌అలుక్కాస్ ఖమ్మం షోరూమ్‌లో జరుగుతుంది. సందర్శకులను డైమండ్స్ యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి వస్తువు లగ్జరీ, ప్రేమ మరియు శాశ్వతమైన ఆకర్షణ యొక్క కథను చెబుతుంది.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా

### వరంగల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్





తెలుగు గళం న్యూస్ నర్సంపేట మే 22

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తామని అన్నారు. వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించడం జరుగుతుందనీ ప్రభుత్వం అందిస్తున్న 6 గ్యారంటీలను లబ్ధిదారులకు చేకూర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ పథకాలను,సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్తామని మరియు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు.

## సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలి.



### -ఐఎన్టియుసి నేత తీగల క్రాంతి కుమార్

### చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి జి.ఎం ద్వారా వినతిపత్రం.

సత్తుపల్లి,ఆర్ సి,మే22(తెలుగుగళం) న్యూస్: సత్తుపల్లి పట్టణం సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను కలిసిన ఐఎన్టియుసి జాయింట్ జనరల్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్. సింగరేణిలో సత్తుపల్లి ఏరియా లో ఉద్యోగులను , అధికారులను సమన్వయపరుస్తూ ఉత్పత్తి , రవాణా సాధించుటకు కృషి చేస్తున్న ఏరియా రథసారథి చింతల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిచారు.క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అన్ని డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు జనరల్ మేనేజర్ ద్వారా వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లిలో జిఎం కార్యాలయం ప్రారంభించినప్పటికీ వివిధ డిపార్ట్మెంట్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల సుమారు 90 కిలోమీటర్లు ప్రయాణించి కొత్తగూడెం వెళ్లాల్సి వస్తుందని ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ జీ.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ , ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో అత్యధికంగా సత్తుపల్లి ఏరియా నుండి ఉత్పత్తి మరియు రవాణా జరుగుతున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ స్థానికంగా ఉద్యోగులు ఉండే కాలనీ ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్న సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేస్తూ పీ.వీ.ఎన్ కాలనీలో పార్కింగ్ రూఫ్ షెడ్ , కమ్యూనిటీ హాల్ , ఇండోర్ స్టేడియం , స్విమ్మింగ్ పూల్ , వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు-సిఐటియు విమర్శ

### రూ. 26 వేల కనీస వేతనం ప్రకటించాలని డిమాండ్




పెనుబల్లి, మే 22 (తెలుగుగళం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదని సిఐటియు ఖమ్మం జిల్లా కోశాధికారి చలమాల విఠల్ రావు విమర్శించారు.సిఐటియు పెనుబల్లి మండల కమిటీ సమావేశం చలమాల సూర్యనారాయణ భవనంలో గుడిమెట్ల బాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, దాదాపు 14 ఏళ్ల తర్వాత కనీస వేతనాలను సవరించడం సానుకూలమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టిందని అన్నారు.రాష్ట్రంలో కనీస వేతనాలను మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలుగా మూడు జోన్లుగా విభజించి వేర్వేరుగా ప్రకటించడాన్ని, అలాగే బేసిక్ కరువుభత్యం ను సరైన విధంగా పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020–21లో కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ.18,019 కనీస వేతనం సిఫార్సు చేసిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం రూ.16,000 మాత్రమే ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రోయిడ్ ఫార్ములా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం శాస్త్రీయంగా లెక్కిస్తే కనీస వేతనం రూ.32 వేలుగా రావాలని, ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాల డిమాండ్లు, సలహామండలి సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని వేతనాల పెంపును సవరించాలని కోరారు.ఈ సమావేశంలో తాండ్ర రాజేశ్వరరావు, గాయం తిరుపతిరావు, తడకమల్ల చిరంజీవి, కంటే సత్యం, చిట్టిమొదల కృష్ణ, చీప్ వెంకటేశ్వర్లు, మిద్దె స్వామి, కే. రవీంద్ర, ఎస్.కె చిన్న రాజి, అనపరెడ్డి లక్ష్మయ్య, కొప్పుల గోవిందరావు, మేకల బాజీ, జీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెయింటర్ దారుణ హత్య..



జవహర్ నగర్, 22 మే (తెలుగు గళం): పెయింటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోరఖ్పూర్ నుంచి నగరానికి వలస వచ్చి జవహర్నగర్లోని అంబేద్కర్ నగర్ దొండతోటలో అనిల్ కుమార్(43) నివాసముంటున్నాడు. పెయింటింగ్ కాంట్రాక్టర్‌గా పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనిల్ కుమార్ నివసించే గదిలో నుంచి దుర్వాసన వస్తుందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, కుళ్ళిన స్థితిలో మృతదేహం కనిపించింది. అనిల్ కుమార్ స్నేహితులతో కలిసి మద్యం తాగిన ఆనవాళ్ళు కనిపిస్తున్నాయని, ఆర్థిక తగాదాలా లేక ఇతరత్రా కారణాలతో హత్యకు దారితీసి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కర్రలతో కొట్టి చంపినట్లు కనిపిస్తుందని, గత నాలుగు రోజుల క్రితమే చంపేసినట్లు కనిపిస్తుందని తెలిపారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించామని తెలిపారు. ఇంటి యజమాని అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



వీపనగండ్ల , 22 మే (తెలుగు గళం): మండలంలో బాల్య వివాహాన్ని పోలీసులు అడ్డుకొని మైనర్ బాలికను రక్షించిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన వంక రాధ రామకృష్ణ కుమార్తె అయిన 12 ఏళ్ల మైనర్ బాలికకు తుంకుంట గ్రామానికి చెందిన మండల సురేష్‌తో రహస్యంగా వివాహం జరిపించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరుగుతుండగా సమాచారం అందుకున్న వీపనగండ్ల ఎస్సై వెంటనే అక్కడికి చేరుకుని వివాహాన్ని నిలిపివేశారు. అనంతరం బాలికతో పాటు ఇరు కుటుంబాల తల్లిదండ్రులు మరియు సంబంధిత వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బాలిక మైనర్ కావడంతో ఆమెను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో భద్రతకు అప్పగించారు. బాల్య వివాహాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, చట్ట విరుద్ధంగా మైనర్లకు వివాహాలు జరిపితే తల్లిదండ్రులు మరియు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## విషపూరిత ఫార్మాసిటీకి స్వస్తి.. ప్రపంచ స్థాయి ఫ్యూచర్ సిటీకి నాంది



ఇబ్రహీంపట్నం, 22 మే (తెలుగు గళం): విషపూరిత ఫార్మాసిటీకి స్వస్తి పలికి, ప్రపంచ స్థాయి ఫ్యూచర్ సిటీ కి నాంది పలికామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదిబట్ల సర్కిల్ పరిధిలోని కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా శుక్రవారం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 99 రోజుల ప్రణాళిక ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు తదితర పథకాల అమలు తీరును సమీక్షించారు. వరి పంటకు బోనస్ ద్వారా 1,464 మంది రైతులకు లబ్ధి చేకూరిందని, 1,05,978 కొత్త రేషన్ కార్డులు అందించామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా మనుగడను దెబ్బతీసేలా గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన విషపూరిత ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రపంచ స్థాయిలో ఈ ప్రాంతాన్ని నిలబెట్టేలా ఫ్యూచర్ సిటీకి నాంది పలికామని ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లినా, దేశంలో ఎక్కడా లేని విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలి" అని సూచించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యేలు పలువురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, యాదయ్య, ఈర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కార్పొరేషన్ల ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం,
23 మే 2026



# ప్రజల ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ బాధ్యత

## ఈటెల రాజేందర్



మేడ్చల్, 22 మే (తెలుగు గళం): జవహర్‌నగర్‌లో కొనసాగుతున్న చెత్త డంపింగ్ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నిస్తూ ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాంకీ సంస్థతో ఒప్పందం చేసుకున్న సమయంలో వాసనలు రావని, కాలుష్యం ఉండదని, పర్యావరణ సమతుల్యత దెబ్బతినదని, మానవ ఆరోగ్యానికి ఎలాంటి హాని జరగదని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.అయితే గత 15 సంవత్సరాలుగా రోజుకు సుమారు 15 మెట్రిక్ టన్నుల చెత్త జవహర్‌నగర్‌కు తరలిస్తున్నప్పటికీ, ఆ చెత్త నిర్వహణలో మరియు ఒప్పంద నిబంధనలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు.ఈ నేపథ్యంలో 21 22 తేదీల్లో నిర్వహించిన సమావేశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కమిషనర్ విజయ కృష్ణ ని కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఇందుకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, దేశంలోనే ఇండోర్ నగరంలో తెలుగు ఐఏఎస్ అధికారి నరహరి ఆధ్వర్యంలో చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి, ఆర్గానిక్ ఎరువుల తయారీ వంటి పద్ధతులతో జీరో పొల్యూషన్ దిశగా విజయవంతంగా చర్యలు తీసుకుంటున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు.

ప్రపంచంలో ఎక్కడ ఉన్న ఆధునిక సాంకేతికతనైనా స్వీకరించి, జీరో పొల్యూషన్‌తో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడుతూ, ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా చెత్త నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.జవహర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో సుమారు 16 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, వారిలో ఎక్కువ మంది పేద ప్రజలేనని పేర్కొన్నారు. ఆ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత తనపై ఎంపీగా ఉన్నట్లే, గతంలో ఎంపీగా పనిచేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనా ఉందన్నారు. ఆనాడు ప్రజల కోసం చేసిన పోరాటాన్ని ఈరోజు అధికారంలో ఉండి కార్యరూపంలోకి తీసుకురావాలని కోరారు.

జవహర్‌నగర్ సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభించే వరకు ప్రజల వెంటే నిలబడతామని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

# దాతలను సన్మానించిన సర్పంచ్ , ఉప సర్పంచ్



రాయపర్తి, 22 మే (తెలుగు గళం):మండలంలోని సూర్యతండా శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు.వరలక్ష్మి విశాల్ జ్యూలర్స్ తరపున మూడ్ ప్రతాప్ నాయక్ రూ.10,016/- విరాళం అందించగా, శ్రీ ధరణి ఫర్టిలైజర్స్ తరపున దారావత్ రాజు రూ.10,016/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బనీషా నాయక్ , ఉపసర్పంచ్ శంకర్ నాయక్ శాలువాలు కప్పి సన్మానించి నగదు అందించారు. దాతల కుటుంబాలకు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మునావత్ నారాయణ, విజయ్, శ్రీను తదితరులు పాల్గొని దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఎవరైనా గుడి నిర్మాణానికి విరాళాలు ఇవ్వదలచిన వారు సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ ను సంప్రదించాలని కోరారు.

# కిషోర బాలికల అవగాహన సదస్సు

ఇనుగుర్తి, 22 మే (తెలుగు గళం): మండల కేంద్రంలో కిశోర బాలికల అవగాహన సదస్సును గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 11 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలికలు సమగ్ర వికాసం ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం,చట్టపరమైన బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్యవివాహాలపై, లైంగిక వేధింపుల నివారణ చట్టం (ఫోక్స్) వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పొన్నం కవిత, సిఏలు బొల్ల అశోక్, కంచనపల్లి వెంకన్న, కుంచాల సులోచన, శ్రీరామ్, జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# బి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్, 22 మే (తెలుగు గళం): 296వ డివిజన్ దుండిగల్‌కు చెందిన కే. అశోక్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తమ ఫౌండేషన్ ద్వారా భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, దొంతి మహేష్, కృష్ణ యాదవ్, బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వదంతులను నమ్మొద్దు-అప్రమత్తంగా ఉండండి

### సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై సీఐ,డీ. విశ్వేశ్వర్ హెచ్చరిక



గీసుకొండ, 22 మే (తెలుగు గళం): కోటగండి మైసమ్మ టెంపుల్ - పోతురాజుపల్లి రోడ్‌లో బీహార్ వ్యక్తులు దాడులు చేస్తున్నారు అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిర్ధారణ లేనిదని గీసుగొండ పోలీసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి ఘటనపై అధికారిక సమాచారం లేదని తెలిపారు. ప్రజలు వదంతులను నమ్మి భయాందోళనలకు గురికావద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు పంపించడం వల్ల ప్రజల్లో అపోహలు, ఉద్రిక్తతలు ఏర్పడే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. గ్రామస్తుల భద్రత కోసం గీసుగొండ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నట్లు సి.ఐ తెలిపారు.

# భూమి వివాదంలో మోసం, దాడి, కేసు నమోదు

గీసుకొండ, 22 మే (తెలుగు గళం): రెడ్డిపాలెం శివారులో భూమి వివాదానికి సంబంధించి కుట్రపూర్వక మోసం, అక్రమ ప్రవేశం, దాడి మరియు బెదిరింపుల ఘటనపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కొత్తవాడకు చెందిన కొండ వెంకటేశ్వర్లు తన బావతో కలిసి సర్వే నెం.204లో భూమిని 1991, 1995 సంవత్సరాల్లో కొనుగోలు చేసి అప్పటి నుంచి ఖబ్జాలో ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భూమికి సంబంధించిన సివిల్ వివాదాన్ని ఆసరాగా చేసుకుని పడకంటి వెంకటేశ్వర్లు నమ్మబలికి మోసపూర్వకంగా సేల్ - కం - జిపిఏ చేయించుకున్నట్లు ఆరోపించారు. అనంతరం కొండపాక నారాయణ చార్యులు, కొత్తపెల్లి మల్లేశం, చెవ్వ మొగిలి పేర్లపై భూమి లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. ఈ నెల 19న సాయంత్రం చెవ్వ మొగిలి, కీసరి రాజుతో పాటు మరికొందరు భూమి వద్దకు చేరుకుని గేట్ తాళం పగలగొట్టి లోనికి ప్రవేశించి దాడి చేసి ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను త్వరలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని వెల్లడించారు.

# సంకల్ప యాత్ర 17వ రోజు గడప గడపకు భారతీయ జనతా పార్టీ

### భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్

### గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్, 22 మే (తెలుగు గళం): గాజులరామారం డివిజన్ పరిధిలో ఉమాదేవి నగర్ 17వ రోజు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బిజెపి స్టేట్ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి చేపట్టిన సంకల్పయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్ విచ్చేసి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉమాదేవి నగర్ బిజెపి నాయకులు శంకర్ సతీమణి శిరీష, కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, బి శ్రీనివాస్ రెడ్డి, సాయి ప్రతాప్, శ్రీనివాస్, యాదిరెడ్డి, చారి,రావుల రాజు, రావుల పృథ్వి, కార్తీక్, చరణ్ ,చిన్న మురళి, శ్రీనివాస్ ,శంకర్ ,సత్యనారాయణ, మహిళా నాయకులు భారతమ్మ, కోమల, సంగణ్ణ, రాణి, అశోక్ చారి, మల్లికార్జున్ యాదవ్ ,శంకర్ ,తుమ్మ నాగేష్, ఆనంద్, ఆనంద్ రెడ్డి, శ్రీకాంత్ ,రామ్ చౌదరి, సతీష్, సంతోష్, రామ్ చంద్రరావు, వికాస్, వినయ్ ,సైదులు ,నాగేశ్వరరావు, శ్రీనివాస్ యాదవ్, తదితర నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

### బీసీల హక్కులకు బలమైన అడుగు

### బీసీ సంక్షేమ సంఘం నాగుల కనుకయ్య



కరీంనగర్, 22 మే (తెలుగు గళం): జాతి జనగణనలో బీసీ కులగణన చేపట్టవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా బాధ్యులు నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజులు తెలిపారు. ఈ మేరకు వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు కులగణన వ్యతిరేకులకు చెంపపెట్టులాంటిదని పేర్కొన్నారు. బీసీల అసలు జనాభా లెక్కలు తెలియకుండా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. బీసీలకు సంక్షేమ పథకాల అమలు, కొత్త పథకాల రూపకల్పన, అలాగే జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో వాటా కల్పించాలంటే కులగణన అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న జనగణనలోనే కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, మే 5న జరిగిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలను రద్దు చేస్తూ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి బీసీ నినాదాన్ని మరింత బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రస్తుత అధ్యక్షుడి ఆధ్వర్యంలో అడ్‌హాక్ కమిటీ కొనసాగుతుందని పేర్కొన్నారు. కొత్త కమిటీల ఏర్పాటు వరకు ఎవరూ పాత బాధ్యతలను ఉపయోగించవద్దని, ప్రతి ఒక్కరూ నాయకులుగానే వ్యవహరించాలని సూచించారు. ఈ నిర్ణయం మే 6వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని తెలిపారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



ఆల్విన్ కాలనీ, 22 మే (తెలుగు గళం): ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు వారి కార్యాలయంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చర్చ్ పాస్టర్లు మరియు ముస్లిం సోదరులు వెంకటేష్ గౌడ్ పేరుమీద ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ వేడుకలకు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, చర్చ్ పాస్టర్లు, ముస్లిం సోదరులు, అభిమానులు మరియు మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దీవించారు. అలాగే వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు పండ్ల పంపిణీ నిర్వహించారు. అలాగే ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీలకతీతంగా పలువురు నాయకులు కార్యకర్తలు మహిళా మణులు వెంకటేష్ గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసి అస్తిత్వ రక్షణకే పోరుకేక

### జూన్ 3న కొత్తగూడలో తుడుందెబ్బ బహిరంగ సభ



గీసుకొండ, 22 మే (తెలుగు గళం): ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో జూన్ 3న మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో నిర్వహించనున్న ఆదివాసి పోరుకేక బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తుడుందెబ్బ జాతీయ కార్యదర్శి సోయం రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సోయం నాగరాజు నాయకత్వం వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి తోటి తెగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప రఘు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల ఆదివాసీలు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అస్తిత్వం కోసం పోరాటమే శరణ్యం: ఆదివాసీల హక్కులు, రిజర్వేషన్లు, భూములు, ఉద్యోగాలు పరిరక్షించుకోవాలంటే సంఘటిత పోరాటమే మార్గమని నాయకులు పేర్కొన్నారు. జల్.. జంగల్.. జమీన్ నినాదంతో ఆదివాసి స్వయం పాలన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టుల నీరు ఆదివాసులకు అందడం లేదని ఆవేదన దేవాదుల, కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుల ద్వారా మైదాన ప్రాంతాలకు సాగునీరు అందుతున్నప్పటికీ ఆదివాసి గ్రామాలకు తాగునీరు కూడా అందడం లేదని కొడప రఘు విమర్శించారు. గోదావరి సమీపంలోనే ఉన్నా ఆదివాసీలు బురద నీటిని తాగాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం జగదీశ్వర్, గేడెం కృష్ణ, గేడెం కార్తీక్, సోయం రవి తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం

## ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం బ్రాంచ్ వారి సర్వసభ్య సమావేశంలో వక్తలు





ఖమ్మం, 22 మే (తెలుగు గళం): ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తాం అని, ది సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ కస్టమర్ల సమావేశంలో బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సభ్యుల సమావేశం ఖమ్మం కావేరి హోటల్ సమావేశ మందిరం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.నరేంద్ర కుమార్ హాజరయ్యారు. సమావేశం ప్రారంభానికి ముందు సొసైటీ వ్యవస్థాపకులు స్వర్గీయ వాసిరెడ్డి హనుమంతరావు చిత్రపటానికి పూలదండలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో చైర్మన్ పి.ఆర్.వి.పి.ఎస్ రాజు గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ సాధించిన వ్యాపార ప్రగతి, విజయాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి సభ్యులకు వివరించారు. మేనేజింగ్ డైరెక్టర్ ఎం.నరేంద్ర కుమార్ సొసైటీ ద్వారా త్వరలో ప్రవేశపెట్టబోయే నూతన పథకాలు, సేవల గురించి సభ్యులకు అవగాహన కల్పించారు. సభ్యులు అడిగిన సందేహాలకు చైర్మన్ ఎం.డీ వెంటనే సమాధానాలు ఇచ్చి పూర్తి వివరణ అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, పురపాలక పెద్దలు, రిలేషన్‌షిప్ మేనేజర్ జి.సాయిబాబు, బ్రాంచ్ మేనేజర్ కె.సైదేశ్వరరావు, సిబ్బంది కె.రాజేష్, టి.వరప్రసాద్, రామ్ గోపాల్, ఎం.మహేష్, ఎం.లక్ష్మణరావు, పి.దయామణి, జి.మేరీ శ్రీ పాల్గొన్నారు.

# మే 22 నుండి జూన్ 7 వరకు జోయాలుక్కాస్ ఖమ్మం బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో మెరుస్తుంది.



ఖమ్మం, 22 మే (తెలుగు గళం): తెలంగాణ – మే 2026 ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, మే 22 నుండి జూన్ 7, 2026 వరకు ఖమ్మంలోని తన షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం, సొగసు మరియు ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉండనుంది. పెళ్లి సెట్ల నుండి సమకాలీన డైలీ వేర్ ఆభరణాల వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వతమైన సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే వస్తువులు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటుంది. జాయ్‌అలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ అండ్ ఎం.డి డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ ఇలా అన్నారు, బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది డైమండ్స్ యొక్క శాశ్వత ఆకర్షణకు మరియు జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. ఖమ్మం మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్‌లో ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు చక్కటి నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా, ప్రదర్శన సమయంలో రూ.1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలు చేసిన ప్రతి కస్టమర్‌కు ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది. బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' జూన్ 7, 2026 వరకు ప్రత్యేకంగా జాయ్‌అలుక్కాస్ ఖమ్మం షోరూమ్‌లో జరుగుతుంది. సందర్శకులను డైమండ్స్ యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించమని ఆహ్వానిస్తున్నాము, ఇక్కడ ప్రతి వస్తువు లగ్జరీ, ప్రేమ మరియు శాశ్వతమైన ఆకర్షణ యొక్క కథను చెబుతుంది.

# వరి కోత మిషన్‌లో పడి చనిపోయిన కొండచిలువ



అక్కన్నపేట, 22 మే (తెలుగు గళం): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్ చెరువుతండాలోని ఓ వరి పొలంలో కొండచిలువ ప్రత్యక్షమైంది వరి కోత మిషన్‌తో కోతలు నిర్వహిస్తుండగా కొండచిలువ మిషన్‌లో పడి చనిపోయింది. రైతు బానోతు అనిల్‌కు చెందిన పొలంలో ఈ ఘటన చోటుచేసుకుంది చనిపోయిన కొండచిలువను చూసేందుకు చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆసక్తిగా పరిశీలించారు. తండా పరిసర ప్రాంతాల్లో కొండచిలువలు కనిపించడం సాధారణ విషయమేనని స్థానికులు తెలిపారు.

# నా పై వచ్చిన వార్తల వెనుక డబ్బుల వివాదం ఉంది సర్పంచ్ శ్రీధర్ రావు !




నవాబ్‌పేట్, 22 మే (తెలుగు గళం): ఎర్రమట్టి తరలింపుల వ్యవహారంపై వెలువడిన వార్తలకు సంబంధించి చిట్టిగిద్ద గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు స్పందించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల కోసం లబ్ధిదారులే స్వయంగా జేసీబీలు, టిప్పర్లను ఏర్పాటు చేసుకుని ఎర్రమట్టి తరలించుకున్నారని ఆయన తెలిపారు. తాను గ్రామంలో జరుగుతున్న జేసీబీ పనుల పర్యవేక్షణ నిమిత్తం మాత్రమే అక్కడికి వెళ్లినట్లు పేర్కొన్నారు. అయితే కొందరు తనపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఒక రిపోర్టర్ తనను సంప్రదించి డబ్బులు డిమాండ్ చేశాడని, తాను రూ.3 వేల వరకు ఇచ్చినప్పటికీ మరింత మొత్తం ఇవ్వలేదనే కారణంతో తనపై ప్రతికూల వార్తలు ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ ఆరోపించారు. తనపై వచ్చిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, అవసరమైతే సంబంధిత అధికారుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఆయన కోరారు.

# పుడమిని జీవరాశులను వృక్ష సంపదను కాపాడాలి



హుస్నాబాద్ , 22 మే (తెలుగు గళం): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ విలేకరులకు ప్రకటన విడుదల చేశారు నేడు అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుడమి మీద ఉన్న జీవరాశులు వృక్ష సంపద కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు కాలుష్యాన్ని తగ్గిద్దాం మొక్కలను పెంచుదాం అనే నినాదంతో ముందుకు సాగుదామని ఆయనే ప్రతిమభూనాడు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని గ్రామాల్లో చెరువుల్లో కుంటల్లో కలుషితం కాకుండా కాపాడాలని ఆయన అన్నారు పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత గుర్తించాలని పేర్కొన్నారు మొక్కలు పెంచితేనే మానవ మునగడ ఆయన అన్నారు పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు జీవరాసులను కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన గుర్తు చేశారు అడవి సంపదను కాపాడాలని ఇంటివద్ద చెట్టును పెంచండి అని ప్రజలకు విద్యార్థులకు వృక్షో రక్షితి రక్షిత అని పిలుపునిచ్చారు పర్యావరణ దిక్సూచి సహజమైన అడవి సంపదని ఆయన అన్నారు. వేసవి తాపం నుంచి పశుపక్షాదులను కాపాడాలని పర్యావరణంలో జరుగుతున్నటువంటి వాతావరణ మార్పులకు కారణమైన మానవుడు మళ్లీ పర్యావరణ పరిరక్షణ కొరకు ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని ఆయన పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా ఆలోచించాలని ఆయన వేడుకున్నారు ఇలాంటి పర్యావరణ మహోద్యమంలో విద్యార్థి, యువత, సమాజం కలిసి రావాలని సంకల్ప సచ్చేంద్ర సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ కోరారు.

# ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి చేతి సంచులను ఉపయోగిద్దాం




పెన్ పహాడ్, 22 మే (తెలుగు గళం): ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి చేతి సంచులను ఉపయోగిద్దామని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట నరేందర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు. సూర్యాపేట గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ అనాజిపురంలో బయోడైవర్సిటీ డేను గురువారం నిర్వహించారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లను నాటి సంరక్షించాలని సూచించారు అనంతరం విద్యార్థులకు చేతి సంచులను పంపిణీ చేశారు. స్కూల్ ప్రిన్సిపల్ కోడి లింగయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం వద్ద పురుగుల మందు డబ్బాతో రైతు నిరసన



ఎల్లారెడ్డిపేట, 22 మే (తెలుగు గళం): మండల కేంద్రానికి చెందిన గన్న రాజు రెడ్డి తాను పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ కు తెచ్చారు. 17 శాతం మ్యాచ్ వచ్చే వరకు ధాన్యాన్ని గత 15 రోజులుగా ఆరబోసి కుప్పగా పోసి వర్షం వచ్చిన తడవకుండా నిల్వ చేశాడు. నిర్వాహకులు సీరియల్ వైస్ గా తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. తన వరి ధాన్యం సీరియల్ పేరుతో కాంట పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందుతో నిరసన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రాజు రెడ్డి ని సముదాయించారు. అదేవిధంగా ఐకేపీ సెంటర్ నిర్వాహకులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని పోలీసులు కోరారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్



ఖమ్మం, 22 మే (తెలుగు గళం): ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని, నగరంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న, అంతరాష్ట్ర నిందితుడిని ఖమ్మం అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏ.సీ.పీ రమణమూర్తి తెలిపారు. శనివారం ఖమ్మం ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నెంబర్ లేని పల్సర్ మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించినట్లు తెలిపారు. అతను గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం, అంకిరెడ్డి పాలెం చెందిన అంతరరాష్ట్ర దొంగ అయిన పట్నాల వెంకట దుర్గ ప్రభు అలియాస్ అఖిల్ 29 సంవత్సరాలు, జిమ్ ట్రైనర్ గా గుర్తించారు. శుక్రవారం నగరంలోని శ్రీరాం నగర్ రోడ్డు నెం. 7లో ఒక మహిళ ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె మెడలో బంగారు చైన్ ను గమనించి ఎలాగైనా లాక్కొని దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, తనని ఎవరు గుర్తు పట్టకుండా ముఖానికి ఖర్చీఫ్ కట్టుకుని, తన మోటార్ సైకిల్ గుర్తు పట్టకుండా వుండేందుకు నెంబర్ లేకుండా, పల్సర్ అనే పేరు కనిపించకుండా అట్టి పేరుపై తెల్లటి స్టిక్కర్ అంటించి, ఆమె ప్రక్కనే తన మోటార్ సైకిల్ ను ఆపి, ఒక్కసారిగా ఆమెను వద్దకు వెళ్ళి చంపుతానని గట్టిగా బెదిరించి ఆమె మెడలో వున్న చైన్ బలవంతంగా లాక్కొని పారిపోతూ, తన మోటార్ సైకిల్ ఎక్కే క్రమంలో తను లాక్కొన్న చేతిలోని బంగారు చైన్ జారీ క్రింద పడినది. బాధితురాలు ఫిర్యాదుపై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరిగి శనివారం మరలా అదేవిధంగా ఒంటరి మహిళలను, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడాలని ఉద్దేశంతో ఖమ్మం కు వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం, పల్నాడు జిల్లా నర్సరావు పేట, ఒంగోలు జిల్లా అద్దంకి, గుంటూరు జిల్లా పొన్నూరు ఒంటరిగా వెళ్తున్న మహిళల లను లక్ష్యం గా మెడలో నుండి గొలుసులు లాక్కొని పోగా, ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలో నిందుతుడిని చూస్తే గుర్తు పడతారని, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఒంటరిగా వున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలలో గొలుసులు దొంగతనం చేద్దామని ఖమ్మం పట్టణం వస్తునట్లుగా నిందుతుడు తెలిపినాడని ఏ.సీ.పీ వివరించారు. ముఖ్యం గా తాను డబ్బులు లోన్ తీసుకున్న ఈ.ఎం.ఐ లు కట్టడానికి, తన కుటుంబాన్ని పోషించడానికి, తన విలాసవంతమైన జీవితానికి తనకు వచ్చిన డబ్బు సరిపోక పోవడంతో నేను ఎలాగైనా సులబంగా డబ్బు సంపాదించాలని అనుకుని ఒంటరిగా వెళ్తున్న, మహిళల మెడలో నుండి గొలుసులు లాక్కెళ్లలాని నిర్ణయించుకుని నేరలకు పాల్పడినట్లు తెలిపారు. ఒంటరి మహిళలలు,వృద్ధులు ఇలాంటి నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ.సీ.పీ తెలిపారు.

# జగిత్యాలలో హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్



జగిత్యాల, 22 మే (తెలుగు గళం): జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణనగర్‌కు చెందిన ఎర్రోజు సాయికిరణ్ పట్టణంలోని టవర్ సర్కిల్ ప్రాంతంలో శ్రీరామ గోల్డ్ జువెలరీ వర్క్‌షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని వద్ద పని చేస్తున్న పురానిపేటకు చెందిన ఇందూరి రాజమౌళి(51) ఫిర్యాదుదారుడి వద్ద డబ్బులు తీసుకున్నాడు. అనంతరం డబ్బుల విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో రాజమౌళి తన మోటార్ సైకిల్ నుంచి పెట్రోల్ తీసి సాయికిరణ్ పై పోసి నిప్పంటించేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే సాయికిరణ్ అక్కడి నుంచి తప్పించుకోవడంతో ప్రమాదం తప్పింది. ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ ఎస్సై ఎం.సుప్రియ హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు ఇందూరి రాజమౌళిని గురువారం జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కాలేజ్ వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.

# ఎల్‌టి వైర్ తెగి గడ్డివాము, మామిడి తోట దగ్ధం



మోతే, 22 మే (తెలుగు గళం): మోతే మండలం రాఘవాపురం ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం ఎల్‌టి వైర్ తెగిపడటంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న గడ్డివాములకు మంటలు అంటుకుని, అక్కడి నుంచి మండవ మల్లయ్యకు చెందిన మామిడి తోటకు వ్యాపించాయి. ఈ ఘటనలో సుమారు 30 మామిడి చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అనంతరం ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా, మరో ప్రాంతంలో మంటలు ఆర్పుతున్నామని తెలిపినట్లు గ్రామస్తులు చెప్పారు. ఫైర్ సిబ్బంది సమయానికి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ స్వయంగా మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో రైతు మండవ మల్లయ్యకు సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు.

# సత్య దేవ్ వైల్డ్ యాక్షన్ మోడ్




డిఫరెంట్ కథలతో, స్పెషల్ క్రేజ్ పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకుల్లో వెర్సటైల్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. త్వరలో మహేశ్ బాబు నిర్మాణంలో 'రావు బహదూర్' చిత్రంతో వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ఇంతలోనే మరో మూవీని ప్రకటించి అందరిని ఆశ్చర్యపరిచాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్ కూడా రివీల్ చేశాడు హీరో. సత్యదేవ్ కెరీర్‌లో 16వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ మూవీకి 'సమవర్తి' అనే క్యాచీ టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కొందరు వ్యక్తులు కత్తులు, వెపన్స్‌తో సత్యను చుట్టుముట్టగా.. చెవిలో హెడ్ ఫోన్స్, నోట్లో బీడీతో నుదుటిపై గాటుతో చేతులు కట్టుకుని కూల్ మాస్ ఇంటెన్స్‌గా చూస్తున్న సత్యదేవ్ లుక్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. కాగా.. ఈ చిత్రానికి అజయ్ నాగ్ దర్శకత్వం వహిస్తుండగా.. వైల్డ్ యాక్షన్ అడ్వెంచర్‌గా రుద్ర పిక్చర్స్, పంచభూత క్రియేషన్స్ బ్యానర్‌పై శశిధర్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి నిర్మిస్తున్నారు. సింజిత్ ఎర్రమల్లి మ్యూజిక్ అందిస్తున్న ఈ మూవీ పాన్ ఇండియా భాషల్లో రూపొందుతోండగా త్వరలో రిలీజ్ అప్డేట్ ఇవ్వనున్నారు మేకర్స్.

# 'డ్రాగన్ 2' మాస్టర్ ప్లాన్ లీక్!




మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం 'డ్రాగన్'. ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలను ఆకాశానికి ఎత్తేసిన ఈ సినిమా, లేటెస్ట్ గా విడుదలైన గ్లిమ్స్ తో ఆ హైప్ ను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్ళింది. ముఖ్యంగా తారక్ మాస్ లుక్, డార్క్ టోన్, మైండ్ బ్లోయింగ్ విజువల్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో యూట్యూబ్ లో 24 గంటల్లోనే ఏకంగా 64 మిలియన్ వ్యూస్ సాధించి ఆల్ టైం రికార్డ్ సెట్ చేసింది. ఇదిలా ఉంటే, ఇప్పుడు 'డ్రాగన్ పార్ట్ 2' గురించి ఫిలిం నగర్ సర్కిల్స్ లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ సినిమా రెండు భాగాలుగా రానుందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది.

'డ్రాగన్' కథ చాలా పెద్ద స్థాయిలో ఉండడంతో ప్రశాంత్ నీల్ దీనిని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ఫిక్స్ అయినట్లు టాక్. అయితే ఈసారి 'సలార్' మూవీలా కాకుండా ఒక పక్కా ప్లాన్ వేస్తున్నాడట నీల్, 'సలార్' సినిమాను రెండు భాగాలుగా ప్రకటించిన ప్రశాంత్ నీల్, మధ్యలో ఎన్టీఆర్ తో 'డ్రాగన్' ను సెట్స్ పైకి తీసుకెళ్ళాడు. కానీ, 'డ్రాగన్' పార్ట్స్ మధ్య మాత్రం ఎలాంటి గ్యాప్ ఇవ్వకూడదని డిసైడ్ అయ్యాడట. అందుకే, పార్ట్ 1 తో పాటే పార్ట్ 2 కి సంబంధించిన షూటింగ్ ను కూడా సమాంతరంగా పూర్తి చేస్తున్నట్లు సమాచారం.

చాలా తక్కువ గ్యాప్ లోనే 'డ్రాగన్ 2' ని థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ చూస్తున్నారు. డ్రాగన్ పార్ట్ 1: జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. డ్రాగన్ పార్ట్ 2: కేవలం ఆరు నెలల వ్యవధిలోనే, అంటే డిసెంబర్ 2027 లోనే రిలీజ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమా ఫస్ట్ పార్ట్ ఆఫ్ఘనిస్తాన్ బ్యాక్ డ్రాప్ లో సాగనుండగా, సెకండ్ పార్ట్ మాత్రం ఇంటర్నేషనల్ డ్రగ్ మాఫియా నెట్వర్క్ అయిన 'గోల్డెన్ ట్రయాంగిల్' నేపథ్యంలో ఉండబోతోంది. అన్నట్టు.. పార్ట్ 1 కోసం బాగా బరువు తగ్గిన ఎన్టీఆర్, పార్ట్ 2 కి వచ్చేసరికి కథ డిమాండ్ మేరకు మళ్ళీ బల్క్ లుక్ లోకి మారనున్నట్లు గట్టిగా టాక్ వినిపిస్తోంది. మరి ప్రశాంత్ నీల్ సృష్టించబోయే ఈ డ్రాగన్ సామ్రాజ్యం బాక్స్ ఆఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను వేటాడనుందో చూడాలి!

# 'గాయపడ్డ సింహం' ఓటీటీ రిలీజ్



టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్‌లో నటించిన లేటెస్ట్ క్రేజీ కామెడీ ఎంటర్‌టైనర్ 'గాయపడ్డ సింహం'. కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించిన ఈ ఇంట్రెస్టింగ్ కామెడీ స్పూఫ్ డ్రామా.. ప్రమోషన్స్‌తో మంచి హైప్ క్రియేట్ చేసుకున్న, ఆడియన్స్‌ను మెప్పించే బలమైన కంటెంట్ లేకపోవడంతో, బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఊహించని విధంగా డిజప్పాయింట్మెంట్‌నే మిగిల్చింది. థియేట్రికల్ రన్ త్వరగానే ముగిసిపోవడంతో, ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకుని ఆడియన్స్ ముందుకు తెచ్చేసింది. కాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం మే 22, 2026 అధికారికంగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న యూజర్లు అందరూ ఇంట్లోనే కూర్చుని ఈ వీకెండ్‌లో ప్రశాంతంగా ఈ కామెడీ స్పూఫ్ డ్రామాను వీక్షించవచ్చు. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్‌తో పాటు ఒకప్పటి టాలీవుడ్ స్టార్ హీరో, వర్సటైల్ యాక్టర్ జేడీ చక్రవర్తి ఒక కీలక పాత్రలో నటించడం విశేషం. సప్త అశ్వ మీడియా వర్క్స్.. జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఓటీటీలో ఒకసారి ట్రై చేయవచ్చు.

# 'పెద్ది' నుండి స్పెషల్ సాంగ్ ప్రోమో రిలీజ్




మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న 'పెద్ది' చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వస్తున్న ఈ మోస్ట్ అవైటెడ్ రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా నుండి మెగా ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆ 'ఊరమాస్ ట్రీట్' వచ్చేసింది.. ఈ చిత్రంలోని హై-వోల్టేజ్ స్పెషల్ సాంగ్ ప్రోమోను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు.


ప్రోమో కట్ చూస్తుంటే థియేటర్లలో మాస్ ఆడియన్స్‌కు పూనకాలు రావడం ఖాయం అనిపిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా విడుదల చేసిన ఈ స్పెషల్ మాస్ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మార్క్ ఎనర్జిటిక్ బీట్స్, రామ్ చరణ్ ఊరమాస్ గ్రేస్ ఈ ప్రోమోకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో పాటు స్టార్ బ్యూటీ శ్రుతి హాసన్, ఈ చిత్ర కథానాయిక జాన్వీ కపూర్ కూడా కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. ముగ్గురు స్టార్స్ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఊరమాస్ స్టెప్పులతో డ్యాన్స్ ఫ్లోర్‌పై అరాచకం సృష్టించారు.

కాగా మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహించబోయే ఒక గ్రాండ్ లైవ్ ఈవెంట్‌లో ఈ ఫుల్ సాంగ్‌ను అధికారికంగా లాంచ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసింది. ఈ ఈవెంట్‌లో ఏఆర్ రెహమాన్ స్వయంగా లైవ్ పర్ఫార్మెన్స్ ఇవ్వబోతుండటం విశేషం. కేవలం ప్రోమోతోనే ఈ రేంజ్ హైప్ క్రియేట్ చేసిన ఈ సాంగ్.. నేడు ఫుల్ లిరికల్/వీడియో బయటకు వచ్చాక ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో చూడాలి.

# థియేటర్లలో మళ్లీ 'రాక్‌స్టార్' రచ్చ

సమ్మర్‌లో పెద్ద సినిమాలేవి విడుదలకు లేకపోవడంతో టాలీవుడ్‌లో రీ-రిలీజ్‌ల ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల పాత సూపర్ హిట్ చిత్రాలను మళ్లీ వెండితెరపై చూసేందుకు అభిమానులు ఎంతగానో ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే, ప్రిన్స్ మహేశ్ బాబు కెరీర్‌లో కల్ట్ క్లాసిక్ చిత్రంగా నిలిచిన '1 నేనొక్కడినే' మళ్లీ థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమైంది. ఈ సినిమాను అత్యాధునిక 4కే అల్ట్రా హెచ్‌డీ వెర్షన్‌లో, అద్భుతమైన సౌండ్ క్వాలిటీతో ప్రపంచవ్యాప్తంగా భారీగా రీ-రిలీజ్ చేయబోతున్నారు.

లెజెండరీ యాక్టర్, సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా మే 31న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ 4కే రీ-రిలీజ్ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. యూట్యూబ్‌లో ఈ ట్రైలర్ చూసిన అభిమానులు రాక్‌స్టార్ గౌతమ్ ఈసారి థియేటర్లను తగలబెట్టడం ఖాయం అంటూ కామెంట్లు పెడుతున్నారు.




క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో 2014 సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం, అప్పట్లో తెలుగు ప్రేక్షకులకు సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ అనుభూతిని పరిచయం చేసింది. ఆ సమయంలో కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించనప్పటికీ, కాలక్రమేణా టాలీవుడ్ హిస్టరీలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మైండ్-గేమ్ థ్రిల్లర్‌గా, కల్ట్ క్లాసిక్‌గా గుర్తింపు తెచ్చుకుంది. మహేశ్ బాబు ప్రదర్శించిన అద్భుత నటన, క్లిష్టమైన స్క్రీన్‌ప్లే సినిమాను మరో లెవెల్‌కు తీసుకెళ్లాయి.

ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ (టాలీవుడ్ డెబ్యూ) కథానాయికగా నటించగా, మహేశ్ తనయుడు గౌతమ్ ఘట్టమనేని చైల్డ్ ఆర్టిస్ట్‌గా చిన్నప్పటి మహేశ్ పాత్రలో కనిపించి మెప్పించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.